# మనకు రావలసిన డి.ఏ ఎంత?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకు (వినియోగదారుల ధరల సూచీ) అనుగుణంగా ఆరు నెలలకు ఒకసారి అనగా ప్రతి జనవరి, జూలై నెలలలో డి.ఏను పెంచాలి అలాగే పెంచుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగుల వేతన సవరణ 10సంవత్సరాలకు చేస్తుండగా, మనకు రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాలకోసారీ వేతన సవరణ చేస్తున్నదీ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరుగుతున్న ధరలకు (వినియోగదారుల ధరల సూచీ) అనుగుణంగా ఇచ్చే డి.ఏ తో రాష్ట్ర డి.ఏ ను న్యూట్రలైజ్ చేయడానికి రాష్ట్ర వేతన సవరణ సమయంలో కేంద్రం తన వేతన సవరణల ప్రకారం ప్రకటించిన డి.ఏ 1%పెరిగిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డి.ఏ పెరుగుదలకి ఒక పార్ములా ప్రకారం ఆయా వేతన సవరణలలో సూచిస్తుంది. తేది 01.07.2013 నుండి అమలులోకి వచ్చిన రాష్ట్ర 10వ వేతన సవరణలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డి.ఏ ను కేంద్ర ప్రభుత్వం కేంద్ర 6వ వేతన సవరణ అణుగుణంగా ప్రకటించే డి.ఏ పై 0.524% గా పార్ములా సూచించారు. ఈ పార్ములాను సూచిస్తూ రిపోర్ట్ లో చెప్పిన విషయం ఒసారి పరిశీలిస్తే క్రింది విదంగా ఉంది.

*"Several employees' associations have requested for sanction of D.A. on par with Central Government employees and some of them, have requested for equal rate of D.A. on par with Central Government employees. The Government of India evolved their scales by merging Dearness Allowance as on 01.01.2006, with Basic Pay. We have, as is the practice in the State, recommended merging of Dearness Allowance in Basic Pay as on 01.07.2013. Since the Basic Pay has been worked out by us by merging Dearness Allowance at a higher level than the Government of India, the rate of Dearness Allowance sanctioned to the employees of the Government of India cannot be adopted directly in respect of the employees of the State Government. For this purpose, the State Pay Revision Commissioners have been recommending a conversion formula, to ensure that the quantum of Dearness Allowance sanctioned is at par with what is sanctioned by the Centre."*

*Accordingly, this Commission recommends that Dearness Allowance be regulated at 0.524% (536:1022) for the State Government Employees for every 1% of Dearness Allowance sanctioned to the employees of Government of India With effect from 1.1.2014.*

తేది 01.01.2006 నాటి కేంద్ర 6వ వేతన సవరణ నాటికి వినియోగదారుల ధరల సూచి 536 వద్ద ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 9వ వేతన సవరణ సందర్భంగా తేది 01.07.2008 నాటి బెసిక్ ఫే లో డి.ఏ కలిసినందున వినియోగదారుల ధరల సూచి రాష్ట్ర డి.ఏ ప్రకారం వినియోగదారుల ధరల సూచి 626పాయింట్లతో సమానం అనీ 9వ వేతణ సవరణ కమిషన్ రిపోర్ట్ చూస్తే ఇలా ఉంది. "*The Commission accordingly recommends that the DA be regulated at 0.856% (536:626) for the state employees for every 1% of DA sanctioned the Employees of Government of India w.e.f 01.01.2009".*

అదేవిధముగా తేది 01.07.2013 నాటికి రాష్ట్ర 10వ వేతన సవరణ సందర్భంగా 9వ వేతణ సవరణ ప్రకారం ఆరోజుకి ఉన్న బేసిక్ ఫే లో డి. ఏ ను కల్పగా వినియోగదారుల సూచి 1022 పాయింట్లతో సమానంగా లెక్కించారు. ఇది ఎలా లెక్కించారో చూద్దాం...

తేది 01.01.2006 నాటి కేంద్ర 6వ వేతన సవరణ నాటికి Central వినియోగదారుల ధరల సూచి - 536 పాయింట్లు.

State DA సమాన Central వినియోగదారుల ధరల సూచి - 626

- **536/626 = 0.856**

9వ **PRC** ద్వారా మనకు సూచించిన డి.ఏ పార్ములా **0.856%**

01.07.2013 నాటికి మన D.A 63.344%.

Central వినియోగదారుల ధరల సూచి - 536 పాయింట్లు

State DA సమాన Central వినియోగదారుల ధరల సూచి – 1022

**{626 + (626 X 63.344) = 626 + (396.53344)**

**= 626 + 396 = 1022}**

- 536/1022 = 0.524

**RPS, 2015 DA percentage:**

- 0.524% (536:1022)

ఈ పార్ములా ప్రకారం తేది 01.01.2014 నుండి అమలు చేయాలని కమీషన్ సూచించినా మనకు 10వ వేతన సవరణ ఆర్థిక లబ్ధి 01.07.2013 నాటి నుండి జరుగలేదు కాబట్టి 10వ వేతన సవరణ ఆర్థిక లబ్ధి అమలు జరిపిన తేదీ నుండి మాత్రమే వర్తిస్తుంది. అనగా తేదీ 01.02.2015 నుండి తదుపరి వేతన సవరణ అమలయ్యే వరకు ఈ పార్ములా అమలులో ఉంటుంది.

తేదీ 01.01.2016 నుండి కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు 7వ వేతన సవరణ అమలులోకి వచ్చింది. కానీ మన డి.ఏ పార్ములాను కేంద్ర 6వ వేతన సవరణ డి.ఏ పైన లెక్కిస్తారు.

కేంద్రం 7వ వేతన సవరణ ప్రకారం తమ ఉద్యోగులకు 01.07.2016 నుండి డి.ఏ ను Government of India OM No. 1/2/2016-E.II(B) Ministry of Finance dt.04.11.2016 ప్రకారం **2%**ను, 6వ వేతన సవరణ ప్రకారం తమ ఉద్యోగులకు 7% డి.ఏ ను Government of India OM No. 1/3/2008-E.II(B) Ministry of Finance dt.09.11.2016 ప్రకారం ప్రకటించారు. దీనికి అనుగుణంగా మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ **7% X 0.524 = 3.668%** గా తీసుకున్నాము.

కేంద్రం 7వ వేతన సవరణ ప్రకారం తమ ఉద్యోగులకు తేది 01.01.2017 నుండి Government of India OM No. 1/2/2016-E.II (B) Ministry of Finance dt.30.04.2017 డి.ఏ **2%**ను, 6వ వేతన సవరణ ప్రకారం తమ ఉద్యోగులకు డి.ఏ ను Government of India OM No. 1/3/2008-E.II(B) Ministry of Finance dt.07.04.2017 ప్రకారం **4%** ప్రకటించారు.

దీనికి అనుగుణంగా మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తేది 01.01.2017 నుండి అందనున్న డి.ఏ

- కేంద్రం 6వ వేతన సవరణ ప్రకారం పెంచిన డి.ఏ 4%

దానికి అనుగుణముగా మన డి.ఏ **4% X 0.524 = 2.096%** గా ఉండబోతున్నది.

- **పుట్ట శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్,**
**సాంకేతిక సబ్ కమిటీ**